
# అనాథ నాథుడు

అంబటిపూడి కొండయ




**రోజూ ఏడుగంటల వరకూ నిద్ర లేవని సూర్యం ఈ రోజు చాలా ఎర్లీగా ఐదుగంటలకే నిద్ర లేచాడు. అతనీ రోజు మార్నింగ్ ఫ్లైట్‌లో బిజినెస్ పని మీద స్టేట్స్‌కు వెళ్ళబోతున్నాడు. అందుకే అంత ఎర్లీగా నిద్రలేచాడు.**

**ఒక్క గంటలోనే ప్రయాణమయ్యాడు. సూర్యం ఇంటి నుంచి ఆరు గంటలు దాటిన తర్వాత బయలుదేరింది కారు.**

ఎయిర్ పోర్ట్ దిశగా దూసుకెళ్తోంది కారు. తెల్లవారి ఏడుగంటలయినా పూర్తికాలేదు. అప్పుడే సిటీలోని రోడ్లన్నీ రద్దీ అయ్యాయి. ఎయిర్ పోర్ట్‌ను చేరడానికి ఇంకా రెండు కిలోమీటర్ల దూరం వుండనగా మెయిన్‌రోడ్డు మీద ఓ క్లినిక్ ఎదురుగా జనం గుంపులుగా వుండటంతో ట్రాఫిక్ కాస్త జామయిపోయింది.

కారు వేగాన్ని స్లో చేశాడు డ్రైవరు.

“ఏమైంది?” డ్రైవర్‌ను అడిగాడు సూర్యం.

“ఏమోసార్! యాక్సిడెంట్ గానీ అయ్యుందేమో...” కారుకి పూర్తిగా బ్రేకులు వేశాడు.

బయట రోడ్డుమీద ఏం జరిగిందో తెలుసుకుందామని కుతూహలం కొద్దీ కారు దిగి రోడ్డు మీదకు వచ్చాడు సూర్యం. సూర్యం కారు దిగి ఓ నాలుగడుగులు ముందుకు వేసే లోపుగానే ట్రాఫిక్ పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేయటం ప్రారంభించారు.

క్రమంగా ట్రాఫిక్ క్లియరవుతోంది.

కానీ రోడ్డు ప్రక్కన మాత్రం జనం గుంపులు గుంపులుగానే మూగివున్నారు. సూర్యంలో కుతూహలం ఇంకా పెరిగిపోయింది.

‘ఖచ్చితంగా యాక్సిడెంటే అయివుంటుంది. సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకూ రోజుకి ఎన్ని యాక్సిడెంట్లో! ఎన్ని ప్రాణాలను బలిగొంటున్నాయో ఈ వాహనాలు. ప్చ్! వాహనాన్ని అని లాభం లేదు. వాహనాన్ని నడిపేవాడే నిజమైన యముడు’ అనుకుంటూ గుంపు దగ్గరకు వెళ్ళాడు. జనాన్ని ప్రక్కలకు నెట్టుకుంటూ వెళ్ళి చూశాడు.

సూర్యం ఊహించినట్లుగా అక్కడ ఏ మనిషి శవమూ లేదు. రక్తపు మరకలు లేవు. అసలక్కడ యాక్సిడెంటే అవలేదు.

అక్కడొక పసికందు...! కొన్ని గంటల వయస్సే వుంటుంది. ఆ శిశువుని చూసి ఒక్క క్షణం ఆశ్చర్యపోయాడు సూర్యం.

గుమికూడిన జనం ఆ బిడ్డ గురించి తలో రకంగా కామెంట్ చేస్తున్నారు.

"పాపం! ఏ తల్లి కన్న బిడ్డో... నడిరోడ్డు మీదే వదిలేసి వెళ్ళిపోయారు"

"తల్లికాదు... ఏ తండ్రి కన్న బిడ్డో...!! తండ్రి ఎవరో తెలియదు కాబట్టే బిడ్డను ఇక్కడే వదిలేసోంది మహా'తల్లి'"

"క్లినిక్ కూడా ఇక్కడే వుందిగా. ఇంకేం? ఓ నాలుగు కాసులు 'తనవి కావనుకుంటే అంతా సవ్యంగానే జరిగిపోతుంది. సామాజిక రుగ్మతలో డాక్టర్లు కూడా తమ వంతు బురద పూసుకుంటున్నారు."

ఆ బిడ్డ గురించి ఎవరికి తోచిన కామెంట్ వాళ్ళు చేస్తుంటే సూర్యం మాత్రం ఆ బిడ్డ ఫ్యూచర్ గురించి ఆలోచనలో పడ్డాడు.

ఎందుకంటే... అనాగరికంగా భూమి మీద జనించిన జీవితానికి సూర్యం ప్రత్యక్ష సాక్షి!

ఒక్కసారిగా సూర్యం హృదయంలోని గత జీవితపు చేదు అనుభవాలు సముద్ర కెరటాల్లా ఎగసిపడినవి.

తక్షణమే వచ్చి కారులో కూర్చున్నాడు. కారు ఎయిర్ పోర్ట్ దిశగా ముందుకు సాగుతుంటే అతని ఆలోచనలు అతడ్ని రెండు దశాబ్దాల వెనక్కి తీసుకెళ్ళాయి.

❀ ❀ ❀

అప్పుడు సూర్యంకు ఆరేళ్ళ వయస్సు.

ఒకనాటి మిట్ట మధ్యాహ్నం వేళ వీధుల వెంట తిరుగుతున్నాడు.

నాలుగు పీలికలు వ్రేలాడుతూ వున్న చిరిగిన చొక్కా, రెండు చోట్ల చిరిగి దేహోపరి తలం కనబడుతున్న నిక్కరు, చింపిరి జుట్టూ దుమ్ము పట్టిన కాళ్ళూ, జిడ్డోడుతున్న ముఖం... ఇదీ సూర్యం అవతారం.

అది వేసవి కావడంతో బాగా దప్పిక గొన్నాడు. వీధి బోర్లన్నీ చెడిపోయాయి, భూగర్భజలం అడుగంటడంతో. ఇక వేరే దారి లేక ఒక ఇంటి గుమ్మం దగ్గర నిలబడి –

"అమ్మా.... మంచి నీళ్ళు...." అని దోసిలిని నోటి దగ్గర పెట్టుకున్నాడు.

ఆ ఇంటావిడ చెంబులో నీళ్ళు పట్టుకుని బయటకు వచ్చింది. సూర్యంను చూడగానే ఆమెకు చిర్రెత్తుకొచ్చింది.

"ఎవర్రా నీకు అమ్మ... ముష్టి వెధవా! యింకోసారి నీ నీచ నోటితో 'అమ్మా' అన్నావంటే చంపేస్తాను జాగ్రత్త!" అని హూంకరించి ధబాల్న తలుపులు మూసేసింది.

ఆ వీధిలో సూర్యం పుట్టు పూర్వోత్తరాలు దాదాపు అందరికీ తెలిసినవే... ఒక్క సూర్యానికి తప్ప.

సూర్యంకు ఎక్కడా కాసిన్ని మంచినీళ్ళు దొరకలేదు. గొంతు తీవ్రంగా ఎండిపోవడంతో ఒక చెట్టు క్రింద కూలబడిపోయాడు.

"అమ్మా అన్నావంటే ఛంపేస్తాను జాగ్రత్త' ఆ వాక్యం ఆ పసివాని చెవిలో కందిరీగ పురుగులా రొద చేస్తోంది.

ఆ వీధిలో అలా ఎంతమంది అన్నారో లెక్కేలేదు.

"అమ్మా" అని సంభోదించటంలో వున్న తప్పు ఏమిటి? అలా పిలిపించుకోవడానికీ అర్హత అంటూ ఒకటి వుండాలా? అయితే అతను అలా ఎవరిని పిలవాలి? ఆ అర్హత ఎవరికి వుంది?

అమ్మ లేనిదే బిడ్డ లేదు గదా. అంటే ఈ బిడ్డకూ అమ్మ అంటూ ఒక కమ్మని ఒడి వుండాలి గదా. ఈ ప్రశ్నలలో ఒక్కదానికి కూడా వాడికి సమాధానం తెలియదు ఒక్క వేదన తప్ప.

అప్రయత్నంగా కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి. అంతేకాదు. వెక్కిళ్ళు పడుతూ ఏడ్వటం కూడా మొదలుపెట్టాడు.

ఆ వీధిగుండా వెళుతున్న ఒక వ్యక్తి సూర్యాన్ని చూసి ఆగాడు.

"ఎందుకు బాబూ ఏడుస్తున్నావు?"

"దప్పి...కవు..తోంది" వెక్కిళ్ళతో చెప్పాడు.

"మంచి నీళ్ళు కావాలా?"

కావాలన్నట్లు తల వూపాడు.

"నేనిప్పిస్తాను గానీ నాతో రా"

ఆ వ్యక్తి వెంట నడిచాడు సూర్యం.


అతను ఒక ఉపాధ్యాయుడు. అతనిది జాలి హృదయం.

"వేసవి కదా, ఎక్కడా నీళ్ళు దొరక్క అవస్థపడుతున్నట్లున్నాడు పాపం" అనుకున్నాడు ఆ ఉపాధ్యాయుడు. వీధి బాలల జీవన స్థితిగతులను కొంచెం ఎరిగినవాడు కావడం చేత ఆ బాలునికి హెల్ప్ చేద్దామను కున్నాడు.

ఒక సోడా బండి దగ్గరకు సూర్యంను వెంటకొనిపోయినాడు.

"ఈ అబ్బాయికి ఒక సోడా కొట్టియ్య వయ్యా" సోడా బండివాడితో చెప్పాడు.

## తాకకండి షాక్ కొడుతుంది



చెప్పేది ఎలక్ట్రిక్ తీగ గురించి కాదు. ఎలక్ట్రిక్ చేప గురించి. చేపల జాతుల్లో చాలా రకాలు అంతో ఇంతో ఎలక్ట్రిక్ షాక్ ఇవ్వడం నేర్చుకున్నాయి. ఎందుకో ఇలా తయారయ్యాయి. ఒకటి ఆహారం కోసం, రెండు తమకు తాము రక్షించుకోవడం కోసం. ఇంకో విషయం రాడార్‌లాగా ఉపయోగించి తమ పరిసారాల విషయం తెలుసుకోవడం కూడా వీలవుతుంది.

ఈ శక్తి వీటికి ఎలా సంక్రమించిందో.

ఇది చాలా సరళమైన విషయమే. ఎందుకంటే మన శరీరంలో కూడా నాడుల ద్వారా కండరాలకి సమాచారం పంపడం సూక్ష్మస్థాయిలో విద్యుత్ ప్రసరణవల్లనే. ఈ చేపల్లో ఆ కండరాలకి సంకోచ వ్యాకోచ శక్తులు పోయి విద్యుదుత్పాదనశక్తి అమితంగా పెరిగిపోతుంది. ఆ నాడుల చుట్టూ ఇన్సులేషన్ ఉండడం వల్ల ఆ చేపకి మాత్రం షాక్ తగలదు.

ఇలాంటి రకానికి చెందినదే ఎలక్ట్రిక్ ఈల్ అస్థిమత్స్యాలలో బాగా ప్రసిద్ధికెక్కిన చేప ఎలక్ట్రోఫోరస్ ఎలక్ట్రికస్ అంటారు. అమెజాన్‌కి చెందినది. వాస్తవానికి ఇది నిజమైన ఈల్ కాదు. బాగా ఎదిగినది 2 మీటర్లు ఉంటుంది. భారీ మనిషంత ఎత్తు. అయితే ఇందులో మూడొంతులు తోకే. ఈ తోకలోనే విద్యుత్ నిర్మాణాలుంటాయి. శరీర అంతరాంగాలు అన్నీ ఆ మిగతా పొట్ట భాగంలోకి ఇమిడిపోతాయి. 500 వోల్టుల విద్యుత్‌ను ఇది విడుదల చేస్తుంది. దీని షాక్‌కి ఒక గుర్రం కూడా దెబ్బ తింటుంది. మనిషి సంగతి చెప్పనక్కరలేదు.

అయితే అప్పుడప్పుడూ కించిత్ విద్యుత్తు విడుదల చేసి పరిసరాలలోని జంతువుల ఉనికి తెలుసుకొంటుంది. ఇలా రాడార్ విధి నిర్వహిస్తుంది. – జమ్మి కోనేటిరావు

సోడాబుడ్డిని చూడగానే సూర్యానికి ప్రాణం లేచి వచ్చింది. ఆబగా త్రాగాడు.

"నీలో వున్న సేవాగుణానికి థ్యాంక్సయ్యా"

"గా థాంక్సేదో నువ్వే తీస్కోని నా సోడా బుడ్డి, పైసల్ నాకిచ్చేయ్...."

"అదేంటీ? ఈ వీధిలోనే వ్యాపారం చేస్తూ, ఈ వీధి బాలునికి ఈ మాత్రం సాయం చేయ లేవా?"

"గీ పోరడు ఈది బాలుడా? గాదు. గీడొక యేశ్యకు పుట్టినోడు. ఈది బాలు డైనా...మంచిగ సంపరదాయంగ పుటక జెందితే గెవ్వడైనా సాయం చేస్తరు. గిట్ల అడ్డగోల్గ బుట్టినోడిని గీ ఈదిల ఎవ్వడూ దగ్గిర జేరనీయరు.

ఆరేండ్ల కిందట, గీ పోరడు పుట్టంగనే ఒక దవాఖాన ముందు నడిరోడ్డుల ఇడిసిపెట్టి పోయింది గీడి తల్లి. గింతవరకూ గా తల్లి ఎవరో గీ పోరడికీ తెల్వదు, లోకానికీ తెల్వదు. గదంత నీ కెందుకులే గానీ, నా పైసల్ నాకిచ్చేయ్ సారూ..."

కానీ, పంతులు గారు మాత్రం అంతటితో ఆగలేదు. సోడావాడికి డబ్బులు చెల్లించి మరి కొన్ని వివరాలు అడిగాడు.

"మరి, ఈ అబ్బాయి ఎలా పెరిగాడు?"

"దవాఖాన ముందు రాస్తా పక్కంగ పురిట్లో పోరడున్నదని తెలిసిన జనమంత తిర్నాల్లెక్క ఎగబడి సూసింద్రు. గట్ల జూసిన మందిల సంతానం మొఖం దెల్వని ఒక జంట గూడ వుండె. పోరడు ఎర్రగ బుర్రగ బాగుండని గా సంతానం లేని జంట గీడ్ని ఎత్తకపోయిన మూడేండ్లకే గాళ్ళు కూడా కాలం సేసింద్రు. గప్పట్నించీ గీని బతుకు ఈది బతుకాయె.

గీడు అక్రమంగ పుట్టిండు గాబట్టే గీడ్ని ఎవ్వడు జేరనీయడు. అసల్ గిలాంటి దరిద్రుల్ని తరిమేయాల..."

"ఆపవయ్యా నీ గోల. ఇలాంటి వాళ్ళకే మనం చేయూతనివ్వాలి" అని అక్కడి నుంచి సూర్యంతో తన ఇంటికి బయలుదేరాడు.

"ఎవరండీ ఈ అబ్బాయి?" పంతులుగారిని గేటు దగ్గరే నిలబెట్టి అడిగింది అతని భార్య.

"పాపం, ఈ అబ్బాయికి ఎవరూ లేరంట"

"అయితే...!"

పంతులుగారిలో తత్తరపాటు బయలు దేరింది.

"ఆదుకుందామని...."

"ఆ హెల్ప్ ఏదో దార్లోనే చెయ్యక పొయ్యారా ఇంటి దాకా తీసుకు రావడ మెందుకు?"

"ఈ అబ్బాయి వీధి బాలుడు. ఒక అనాథ. తనదంటూ ఏదీ లేదు."

ఒక్క నిముషం ఆలోచించింది పంతులు గారి భార్య.

"ఈ అబ్బాయి కులం, గోత్రాలు... ఏమైనా తెలుసా?"

"అలాంటివేమీ లేవు".

"మరి... ఈయన పుట్టు పూర్వోత్తరాలు ఏమిటి?"

"ఈ అబ్బాయి తల్లి... ఒక ఆస్పత్రి ముందు వీధిలోనే... పుట్టగానే ఈ అబ్బాయిని వదిలి వెళ్లిందట. అందుకే ఇతని వంశ నామాలు తెలియదు."

పంతులు గారి భార్యలో కోపం అవధులు దాటింది.

"హమ్మో... వీడు ఒక వేశ్య కొడుకన్న మాట! ఇలాంటి అంటరాని వాళ్ళను పట్టు కొచ్చి యింట్లో పెట్టడానికి మీకు మనస్సెలా ఒప్పిందండి. ముందువాడ్ని ఇక్కడినుంచి తరిమేయ్..." హూంకరించింది ఆమె.

పంతులు గారితో చెప్పించుకోకుండానే తనకు తానుగానే వెనుదిరిగాడు సూర్యం.

ఆ పసివాడికి ఇక తనను ఎవరూ ఆదరించరని అర్థమయిపోయింది. సోడా బండి వాడు చెప్పిన తన పూర్వ కథ అర్థమయిన తర్వాత... ఇక ఎవరినీ సాయం అర్థించకూడదని నిర్ణయించుకున్నాడు. పసితనం నుంచే ఒంటరిపోరాటం మొదలుపెట్టాడు.


తన జీవితంలో చిర్నవ్వుకు చిరునామానే లేదు. అంతా గాంభీర్యమే. ఎన్ని ఒడుదుడుకులో... ఎన్ని అవమానాలో లెక్కేలేదు.

సూర్యానికి వయస్సుతోపాటు తనకు అక్రమంగా జన్మనిచ్చిన తల్లి మీదా ద్వేషం పెరుగుతూ వచ్చింది.

'అమ్మ'..., అదొక కమ్మని పదం. కానీ సూర్యం జీవితంలో అదొక విషపు గుళిక.

బిడ్డలను లాలించని మాతృత్వం... ఒక మాతృత్వమేనా?

బిడ్డకు చీమ కుడితేనే తల్లడిల్లిపోతుంది మాతృహృదయం. మరి... ఈ బిడ్డ గుండెకు ఈటెల్లా తగులుతున్న అవమానాలకు



## అంతలోకే మాయం!

ఓ డిస్కో క్లబ్‌లో ఓ జంట పాటలకనుగుణంగా అందరితో పాటు డ్యాన్సులు చేస్తూ ఊగిపోతున్నారు. డ్యాన్స్‌లో లీనమై తమని తాము మైమరచి వారిద్దరూ శరీరాలను కదుపుతుంటే ఆ జంట మహా ముచ్చటగా ఉందంటూ చుట్టు ప్రక్కలవారి కళ్ళు వీరిమీదనే! కానీ కొంతసేపటికి అమ్మాయి కారు పార్కింగ్ ప్లేస్‌లోనే ఉన్నా, అబ్బాయి కారు మాత్రం తుర్రుమంటూ ముంబాయి నడిబొడ్డులో వున్న ఓ గెస్ట్ హౌస్‌వైపు తుర్రుమంది. అబ్బాయి ప్రక్కన ఎవరూ గుర్తు పట్టకుండా ఓ బురఖా వేసుకున్న స్త్రీ. ఇదేమీ సినిమా కథ కాదండోయ్! ఇందులోని కథా నాయక నాయికలు సల్మాన్‌ఖాన్, కత్రీనాకైఫ్‌లే! పెళ్లి పెటాకుల్లేకుండా ఇలా ఎంతకాలమని గెస్ట్‌హౌస్‌లెంట తిరుగుతారంటూ చెవులు కొరుక్కున్నారు అక్కడివాళ్లు.

మూలకారణమైన ఆ 'తల్లి హృదయం' ఎలా తట్టుకొనగలుగుతుంది?

ఎందుకు తట్టుకోదు? ఖచ్చితంగా తట్టుకోగలుగుతుంది. ఎందుకంటే అది అసలు హృదయమైతేనే గదా! అదొక బండరాయి. సమాజ నైతిక విలువలను పతనం చేయటానికి ఏర్పాటయిన యంత్రంలో అది ఒక ఇనుప పనిముట్టు. సూర్యం తను చేస్తున్న పనిలోనే మాతృప్రేమను అనుభవించాడు. తను చేస్తున్న కష్టంలోనే తల్లి 'పాల'నను పొందాడు. తన ఉన్నతినే తనకు మాతృదీవెనగా అభివర్ణించుకున్నాడు. విధి కలిసి వచ్చింది. అంచెలంచెలుగా లక్షలు సంపాదించాడు.

❋ ❋ ❋

గతం కన్నుల ముందు కదలాడేసరికి సూర్యం కళ్ళు చెమర్చాయి. ఇందాక దార్లో చూసిన పసికందు విషయమై సూర్యం ఒక నిర్ణయానికి వచ్చాడు.

"డ్రైవర్, కారుని మనం వచ్చిన దారికే మళ్ళీ వెనక్కి త్రిప్పు".

సూర్యం అలా ఎందుకు అన్నాడో డ్రైవర్‌కు అర్థం కాలేదు.

"ఫ్లైట్ బయలుదేరడానికి ఇంకొద్ది నిముషాల టైమే వుంది సార్!"

"ఫర్వాలేదు. అసలు ఫ్లైటే వెళ్ళిపోయి ప్రయాణం మిస్ అయినా వచ్చే నష్టం ఏమీ లేదు."

"సర్... స్టేట్స్‌లో షేర్ల కొనుకోలు...."

అతని వాక్యం పూర్తికాక ముందే అడ్డుకున్నాడు సూర్యం.

"అక్కడ కొనుగోలు చేసేది షేర్లు కానీ. ఇక్కడ ఒక జీవితమే బర్న్ అవుతోంది.

డ్రైవర్‌కు ఇంకా అర్థం కాలేదు. కారుని మళ్ళీ వెనక్కు త్రిప్పాడు.

రోడ్డు ప్రక్కన చెత్తలో వున్న పసికందు పాయింట్ రాగానే కారును ఆపమన్నాడు. వెంటనే కారు దిగి ఆ పసికందును ప్రేమగా చేతుల్లోకి తీసుకుని, చుబుకం మీద ఒక ముద్దిచ్చి, వచ్చి కార్లో కూచుని కారుని ఇంటి దిశగా పోనివ్వమన్నాడు డ్రైవర్‌ను.

"ఈ బిడ్డకు అక్రమ జన్మనిచ్చిన ప్రబుద్ధుడు ఇతడేనన్నమాట" అనుకున్నారు అక్కడ వున్న జనం.

కానీ డ్రైవర్‌కు మాత్రం సూర్యం భగవంతునిలా కనబడ్డాడు. ❋

## కాంతి రేఖలు



నాలో
జీవకణం
పెరుగుతున్నప్పుడు
ఏ మూలో
నరాల కొస చిట్లి
బాధ కనుల కాంతిరేఖలు
ప్రజ్వలిత హస్తాల్లో
నన్ను మూసివేస్తే
దాగుడు మూతలాడుకునేందుకు
మనసుకెలా
మనసేసిందో
మరి
కలయిక కీడమంటే
అలా చూస్తుందేమిటి?

– డి. చందువంశీ

# హాయిగా నిద్రించండి

రాత్రిపూట నిద్రపట్టక బాధపడుతున్నారా? అయితే ఇలా చేయండి.

+ ముందుగా గోరువెచ్చని నీటితో స్నానం చేసి వదులుగా ఉండే దుస్తులు ధరించండి.

+ వేడిపాలుతాగండి.

+ నిద్రపోవడానికి రెండు మూడుగంటల ముందే భోజనం చేసెయ్యాలి.

+ ఇప్పుడు మీ బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించండి. గదిలో నైట్ బల్బ్ మాత్రమే ఉండాలి. ఎక్కువ లైటింగ్ ఉన్న గదిలో మీరెంత ప్రయత్నించినా నిద్ర పట్టదు.

+ అగరువత్తులు లేదా అరోమా క్యాండిల్స్ కానీ వెలిగించండి.

+ బెడ్‌రూమ్‌కి కిటికీలు ఉంటే వాటిని తెరచి కర్టెన్లు మాత్రం వెయ్యండి.

+ మీకు నచ్చే సంగీతం పెట్టుకోండి.

+ మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుని హిప్నాటిజం మొదలుపెట్టండి. నా శరీరంలోని ప్రతి భాగమూ, ప్రతి కండరమూ రిలాక్స్ అవుతోంది, అనుకుంటూ అయినట్లుగా భావించండి.

+ ఇప్పుడు మీ మైండ్‌దగ్గరకు రండి. 'నాకెలాంటి సమస్యలు లేవు. ఉన్నా ఇప్పుడు వాటిని గురించి ఆలోచించదలచుకోలేదు. వీటన్నింటినీ పక్కన పెట్టేసా' అని సజెషన్స్ ఇచ్చుకుంటూ నిద్రలోకి చేరుకోండి.

– డి.బి.

